
# రుధిర జ్వాల

—శ్రీకంఠమూర్తి



సత్యమూర్తి కిటికీ తలుపు కొద్దిగా తెరచి బయటికి చూశాడు. ఎదురుగా వంద గజాల దూరంలోని గాంధీ విగ్రహం తప్ప నరమానవుడెవరూ కనిపించలేదు. అంతా నిర్మానుష్యం, నిశ్శబ్దం. అక్కడ ఏమీ జరగనేలేదేమోననిపించేలా వుంది ఆ వాతావరణం. కానీ గంట క్రితం ఆ పరిసరాలలో జరిగిన ఘోర సంఘటన, ఆ సంఘటన తాలూకు విషాదచ్ఛాయలు మాత్రం ఇంకా అక్కడ అలుముకునే వున్నాయి.

సత్యమూర్తి మళ్లీ కిటికీ మూసేసి గుండెను చేత్తో అదిమి పట్టుకున్నాడు. అది ఇంకా ఉద్విగ్నతతో వేగంగా కొట్టుకుంటూనే వుంది. మనసంతా కలచివేసినట్టు ఒకటే ఆందోళన, ఆవేదన. అలాగే వెళ్లి కుర్చీలో కూలబడ్డాడు.

నిన్నటిదాకా అన్నదమ్ముల్లా కలిసిమెలిసివున్న మనుషులు ఒక్క రోజులో ఎందుకిలా మారిపోయారు? పరస్పర ద్వేషంతో ఎందుకిలా కొట్టుకుంటున్నారు? ఎక్కడో ఏదో జరిగిందన్న కసితో పక్కవాడి మీద ప్రతాపం చూపిస్తున్నారెందుకు?" – ఇలాంటి ప్రశ్నలు ఎన్నో వుట్టుకొస్తున్నాయి అతని మనసులో. ఆ 'ఎందుకు?' అన్న ప్రశ్నకు ఒక నిమిషం స్థిమితంగా ఆలోచించగలిగే శక్తే వారికుంటే ఇలాంటి దారుణాలు జరిగేవే కావు...

"ఏమండీ..." అంటూ లోపలి నుంచి వచ్చిన లలిత భర్త వాలకం చూసి కంగారుపడిపోయింది.

పిలిచినా వినిపించుకోకుండా పరధ్యానంగా కూర్చుండిపోయిన అతణ్ణి భుజాలు తట్టి కుదువుతూ – "ఏమండీ... ఏమండీ..." అని మళ్ళీ పిలిచింది.

ఉలిక్కిపడి ఆమె వంక చూశాడు సత్యమూర్తి.

"ఏమయిందండీ?... అలా ఉన్నారేం?" కంగారుగా అడిగింది.

"అదే... ఇందాక జరిగిన సంఘటన గురించే ఆలోచిస్తున్నాను. మనుషులు క్షణాల్లో రాక్షసుల్లా ఎలా మారిపోయారో చూశావా? ఏమీ ఎరుగని ఒక అమాయకుణ్ణి పట్టుకుని మత విద్వేషంతో ఎంతో దారుణంగా, క్రూరంగా హింసించారు. అది తల్చుకుంటోంటే నా గుండె తరుక్కుపోతోంది."

లలిత భర్త తల నిమురుతూ అతన్ని సాంత్వన పరచడానికి ప్రయత్నించింది. "అతను చావలేదు కదండీ... మీరెందుకింతగా బాధపడిపోతున్నారు?"

"సమయానికి పోలీసులు రాబట్టి అతను బతికిపోయాడే కానీ లేకపోతే ఇంకో రెండు నిముషాల్లో వాళ్లు అతన్ని దారుణంగా చంపేసేవాళ్లు. ఇలాంటి సంఘటనలను సినిమాల్లో, టి.వి.ల్లో చూడటం, వాటిని గురించి పేపర్లో చదవడమే తప్ప ఎప్పుడూ ఇలా ప్రత్యక్షంగా చూడలేదు కదా! అందుకని తట్టుకోలేకపోతున్నా. అయినా ఇలాంటి హింసాత్మక సంఘటనలన్నీ ఆ పవిత్ర బాపూజీ విగ్రహం దగ్గరే జరగాలా చెప్పు? అహింసామూర్తి బాపూజీ సాక్షిగా హింస చెలరేగి రక్తం ఏరులై ప్రవహిస్తుంటే, ఆయన ఆత్మ ఎంతగా క్షోభిస్తుందో పాపం! వీళ్లు మనుషులు కారు.. రాక్షసులు. దయ, జాలి లేని కిరాతకులు...

సత్యమూర్తి ఇంకా ఏదో చెబుతూండగానే తలుపు తట్టిన చప్పడయింది. దాంతోపాటు 'అంకుల్... అంకుల్' అన్న పిలుపు కూడా వినిపించింది.

ఒక్క క్షణం భార్యాభర్తలిద్దరూ ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

తరువాత సత్యమూర్తి నెమ్మదిగా వెళ్ళి తలుపు తీశాడు. తలుపు తెరచీ తెరవగానే కంగారుగా లోపలికి దూసుకొచ్చి, ఆ విసురుకి కింద పడిపోయాడు ఓ చిన్న కుర్రాడు. వాడికి పదేళ్ళుంటాయేమో! వాడి చేతిలో రేషన్ కార్డూ, కిరసనాయిలు డబ్బా వున్నాయి. సత్యమూర్తీ, లలితా ఇద్దరూ ఆశ్చర్యంగా చూశారు వాడి వైపు.

"అంకుల్... ప్లీజ్ తలుపేసేయండి అంకుల్" ప్రాధేయపడుతున్నట్టుగా అన్నాడు ఆ కుర్రాడు.

సత్యమూర్తి తేరుకుని తలుపు వేసేశాడు. "నువ్వు... నువ్వు..." అంటూ వాణ్ని తేరిపార చూసి "రెహమాన్ భాయ్ కొడుకు పాషావి కదూ?" అన్నాడు.

అవునన్నట్టు తలూపాడు పాషా. అతని నుదుటి మీది నుంచి రక్తం ధారగా కారుతోంది.

"ఏమయింది బాబూ? అయ్యయ్యో ఈ రక్తమేమిటి?" అంటూ తెగ కంగారు పడిపోయింది లలిత. టించరు, దూది, గుడ్డ అన్నీ తెచ్చి రక్తం తుడిచి ఆ కుర్రాడికి కట్టుకట్టింది.

సత్యమూర్తి అయోమయంగా చూస్తూండిపోయాడు. అతనికి కాలూ, చెయ్యీ ఆడడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తన ఇంట్లో ఒక ముస్లిం కుర్రాడు! అతనికి వెన్నులోంచి వణుకు పుట్టుకొచ్చినట్టయింది. అయినా పైకి మామూలుగా వుండటానికి ప్రయత్నిస్తూ "అసలేం జరిగింది పాషా? ఎక్కణ్నుంచి వస్తున్నావు నువ్వు? మా ఇంట్లోకెందుకు దూరావు?" అని అడిగాడు అనునయంగా.

పాషాకి జరిగింది గుర్తుకొచ్చి మళ్ళీ ఏడుపు వచ్చింది. "మా అమ్మ నన్ను కిరసనాయిలు తెమ్మని చెప్పింది అంకుల్. నేను షాపు కెళ్ళాను. అక్కడ నిలబడి- వుండగానే చాలా మంది పెద్దవాళ్ళు ఏమేమో అరుచుకుంటూ వచ్చి రాళ్ళతో, కర్రలతో అందర్నీ కొడుతున్నారు. షాపు మూసేయమని గోల చేస్తున్నారు. నాకు చాలా భయమేసింది. ఖాళీ డబ్బా తీసుకుని ఇంటికి పరుగెత్తాను. మా గల్లీలో కూడా కొందరు అందరిళ్ల మీద విసురుతూ, అల్లరి చేస్తుంటే ఇక్కడికొచ్చేశాను. పరుగెత్తుకుంటూ వస్తుంటే కిందపడి దెబ్బ తగిలింది" అన్నాడు ఏడుస్తూనే.

అంతలోనే బయట పోలీస్ విజిల్ వినిపించింది. కర్ఫ్యూ విధించడమైందనీ, ఎవరూ బయటికి రాకూడదనీ, తలుపులు వేసుకోవాలనీ మైకులో హెచ్చరిస్తున్నారు.

"ఏడవకు పాషా... మేమున్నాంగా? మీ అమ్మానాన్నల దగ్గరికి నిన్ను క్షేమంగా చేరుస్తాం. భయపడకు"

అయినా పాషా ఏడుపు మానలేదు.

"చూడు పాషా... మీ నాన్న నాకు బాగా తెలుసు. మీ ఇంటికి తీసుకెళ్తానన్నానుగా! ఏడవకు"

ఈ మాట అన్నాడేగానీ సత్యమూర్తికి అతన్ని ఇంట్లోకి రానిచ్చి పొరపాటు చేశానేమోననిపించింది. అతను ముస్లిం. తమ ఇంట్లో ఒక ముస్లిం కుర్రాడు దాక్కున్నాడని ఆ రౌడీ మూకలకి తెలిస్తే ఇంకేమన్నా వుందా? ఈ ఆలోచన రాగానే సత్యమూర్తి భయపడిపోయాడు. ఓసారి భార్య వైపు చూశాడు. ఆమె కూడా ఆ స్థితిలోనే వుంది. కాసేపయ్యాక తేరుకుని ఆమె "ఏమండీ... పాపం కుర్రాడికి ఆకలేస్తోందేమో!" అంది.

"పాషా... ఆకలిగా వుందా? భోంచేస్తావా?" అడిగాడు సత్యమూర్తి.

తలూపాడు పాషా.

లలిత వంటింట్లోకి వెళ్ళి పళ్ళెంలో అన్నం వడ్డించి తీసుకొచ్చి ఇచ్చింది పాషాకి.

అతను భోంచేస్తుంటే సత్యమూర్తి మనసు మనసులో లేదు. ఇతన్ని ఎలా ఇంటికి చేర్చాలి? మార్గం ఏమిటి? కర్ఫ్యూ విధించకపోతే ఎలాగోలా ఇంటికి చేర్చేవాడు. పోనీ తన ఇంట్లోనే వుంచుకుందామా అంటే ఆ రౌడీమూకలకి తెలిస్తే? 'నువ్వు హిందువైపుండి ముస్లిం కుర్రాణ్ని చేరదీస్తావా?' అని తమ మీద దాడిచేస్తే? సత్యమూర్తికి ఈసారి నిజంగానే వణుకుపుట్టింది.

కాసేపయ్యాక తేరుకుని లేచి వెళ్ళి కిటికీ తలుపు కొద్దిగా తెరిచి బయటికి చూశాడు. వీధంతా ఇందాకటిలా నిర్మానుష్యంగా వుంది. ఉండి ఉండి పోలీసుల విజిల్ వినిపిస్తోంది. పోలీసుల బూటుకాళ్ల చప్పుడు గట్టిగా వినిపిస్తోంది. పోలీస్ జీపు రయ్యమని రొద చేసుకుంటూ వచ్చి ఆగింది. మళ్ళీ మైక్‌లోంచి అనౌన్స్‌మెంట్ వినిపించింది. "సోదర సోదరీమణులారా... ఎవరూ బయటికి రావద్దు. తలుపు వేసుకుని ఇంట్లోనే వుండండి. రేపు ఉదయం వరకూ కర్ఫ్యూ విధించడమైనది" అని.

ఇది విని సత్యమూర్తి కిటికీ మూసేశాడు. అంతలో లలిత లోపల్నించి వచ్చి "ఏమిటండీ మైక్‌లో అనౌన్స్‌మెంట్?" అంది.

"ఇందాక అనౌన్స్ చేయలేదా కర్ఫ్యూ విధించామనీ, ఎవరూ బయటికి రావద్దనీ... దాన్నే మళ్ళీ అనౌన్స్ చేస్తున్నారు పోలీసులు" అన్నాడు సత్యమూర్తి.

"ఎప్పటివరకూ కర్ఫ్యూ విధించారండీ?"

"రేపు ఉదయం వరకట!"

"అయ్యో మరిప్పుడెలాగండీ? ఈ కుర్రాణ్ని ఇంటికి ఎలా పంపించాలండీ? ఈ కుర్రాడు మనింట్లో వున్నాడని ఆ మూకలకి తెలిస్తే?"

"కర్ఫ్యూ విధించారు కదా! ఎవరూ వీధుల్లో తిరగడానికి వీల్లేదు. తిరిగితే కాల్చేస్తారు"

"ఏమోనండి నాకు భయంగా వుంది."

"భయపడకు లలితా... రాత్రవగానే ఏదో ఉపాయం ఆలోచిద్దాం."

పాషా భోజనం పూర్తయింది. లలిత అతని దగ్గరికి వెళ్ళి "కొంచెం అన్నం వడ్డించమంటావా పాషా?" అడిగింది.

"చాలు" అన్నాడు పాషా.

సత్యమూర్తి పాషా తల నిమురుతూ "పాషా... తృప్తిగా భోంచేశావా?" అన్నాడు.

చేశానన్నట్టు తలూపాడతను.

"పాషా... మీ అమ్మానాన్న నీ కోసం ఎదురు చూస్తుంటారు కదూ? నువ్వు ఎంతకీ రాకపోతే గాభరాపడివుంటారు. మీ అమ్మ ఏడుస్తూ వుంటుందేమో! అవునూ... ఊళ్లో గొడవలు జరుగుతుంటే నిన్ను షాపుకి ఎందుకు పంపించారు వాళ్ళు?"

"ఇంట్లో కిరసనాయిలు అయిపోయింది

## కనుపర్తి వరలక్ష్మమ్మ

'శారద లేఖలు'లో ఆ శారద ఒక్కొక్కప్పుడు కళావిశారదగా కనిపించేది. రాజకీయాల ప్రసక్తి వచ్చినప్పుడు మహిషాసుర మర్దనిగా సాక్షాత్కరించేది. సంస్కరణ విషయాలు వచ్చినపుడు మైత్రేయిలాగా కమలగట్టేది. విద్యా సమస్యల చర్చలలో గార్గిలాగ దర్శనమిచ్చేది.

ఎవరీ లీలాదేవి? ఎవరీ శారద? ఇరువురూ ఒక్కరేనా? వేర్వేరా? పాఠకులు తహతహలాడిపోయేవారు. ఆ లీలాదేవి, ఆ శారద పల్నాటి ఎర్ర మట్టి రంగు ముతక ఖద్దరు చీరె ధరించి, పెద్ద చదువూ, పదవీ లేని కనుపర్తి వరలక్ష్మమ్మగారని తెలుసుకున్న తర్వాత అందరూ ముక్కు మీద వేలేసుకున్నారు. అయిదవ తరగతి అంతైనా చూడని ఆమె ఏమిటి? ఈ రచనా రామణీయకమేమిటి? పాతికేండ్లయినా నిండని ప్రాయమే, వ్రాతలో ఆ విజ్ఞాన ప్రభలేమిటి? అనుకున్నారు. వరలక్ష్మమ్మగారి పుట్టిన వూరూ, మెట్టిన వూరూ బాపట్లేనని, బాపట్ల ఆంధ్రోద్యమానికి పుట్టినిల్లు కావడమేగాక, అభ్యుదయోద్యమాలకు కాణాచి అనీ ఎరిగినవారు మాత్రం 'అచట పుట్టిన చిగురు కొమ్మైన చేవ' అనుకున్నారు.

'మరపురాని మనీషి'లో తిరుమలరామచంద్ర

అంకుల్. మా నాన్న ఇంట్లో లేరు. అందుకే నన్ను పంపించింది మా అమ్మ' ' అన్నాడు పాషా.

* * *

కొడుకు పాషా ఎంతసేపటికీ ఇంటికి రాకపో యేసరికి రెహమాన్ దంపతులకు బెంగపట్టుకుంది. అతను ఏమైపోయాడోనని తల్లడిల్లిపోయారు. భార్య అయితే "మన పాషా ఎక్కడికి పోయా డండీ? ఆ రౌడీలకు దొరికిపోయాడేమో? వాళ్ళు వాణ్ణి ఏం చేశారో?" అని ఏడుపు లంకించుకుంది.

"ఏడవకు బీబీజాన్. మన పాషాకి ఏమీ జర గదు. అల్లా అతన్ని కాపాడతాడు. నువ్వు బెంగపె ట్టుకోకు" అని భార్యను ఓదార్చాడు రెహమాన్ భాయ్.

"అల్లా కాపాడుతాడండి. అయినా మన ప్రయత్నం మనం చేయొద్దా? పోలీసులకి కంప్ల యింట్ చేయండి"

"కర్ఫ్యూ వున్న సంగతి నీకు తెలీదా బీబీ జాన్? బయటికి వెళితే కాల్చేస్తారు. ఉదయం ఆవతల వీధిలో ఇద్దర్ని చంపేశారట. అందుకే కర్ఫ్యూ విధించారు. అసలు తప్పంతా నీదే. ఊళ్లో గొడవలు జరుగుతుంటే ఎందుకు పంపించావు కిరసనాయులుకి?"


"గొడవలు జరుగుతున్నాయని తెలుసుకానీ హత్యలు జరిగాయని తెలీదు. ఇక్కడికి దగ్గరే కదా షాపు, తొందరగా వచ్చేయొచ్చని పంపాను. మీరేమో ఇంట్లో లేరు. వంట చేయడానికి కిరసనా యిలు లేదు. ఇంకేం చేయమంటారు? అందుకే పాషాను పంపాను."

గడియారం తొమ్మిది గంటలు కొట్టింది. ఎవ రింట్లోనూ టి.వి., రేడియోలు వినిపించడం లేదు. అంతా నిశ్శబ్దం పోలీసుల విజిల్స్ తప్ప.

సత్యమూర్తి కిటికీ దగ్గరికి వచ్చి మెల్లగా తలుపు తెరిచి వీధి వైపు చూశాడు. రౌడీ మూకలు వీధి దీపాలను పగలగొట్టడం వల్ల అక్కడంతా చీకటి ఆవరించి వుంది. దూరంగా ఎక్కడో ఒక దీపం వెలుగుతోంది. ఆ గుడ్డి వెలుతురులో వీధంతా బోసిపోయినట్టు కనిపించింది. అక్కడక్కడ పోలీ సులు కునికిపాట్లు పడుతుండడం కనిపించింది. వెంటనే అతనికి ఓ ఆలోచన వచ్చింది. పాషా వుండే ఇల్లు పక్క సందులోనే వుంది. పరుగెత్తు కుంటూ వెళితే ఐదు నిమిషాల్లో చేరుకోవచ్చు. పోలీసులు ఎలాగూ కునికిపాట్లు పడుతున్నారు. పాషాను తీసుకెళ్లడానికి ఇదే అదను. కరెక్ట్. మంచి ఐడియా అనుకున్నాడు. భార్యను కేకేసి తన ఐడియా చెప్పాడు. ఆమె సరేనంది. ఇద్దరూ పాషా దగ్గరికి వచ్చారు.

"పాషా... నిన్ను మీ ఇంటికి తీసుకెళ్తాను పద" అన్నాడు.

పాషా మొహం విప్పారింది.




ఇద్దరూ వీధి తలుపు దగ్గరికి వచ్చారు. సత్య మూర్తి లైటు వేశాడు. తలుపు తెరచి అటూ ఇటూ చూశాడు ఎవరూ కనిపించలేదు. "పద పాషా... మీ ఇంటికి వెళదాం" అంటూ సత్యమూర్తి అతన్ని తీసుకుని బయటకి అడుగు పెట్టేలోగా బూట్ల చప్పుడు వినిపించింది. బూట్లు అటువైపే వస్తున్న ట్లనిపించింది. వెంటనే సత్యమూర్తి లైటు ఆర్పేసి తలుపు మూసేశాడు. పోలీసులు ముందుకి వెళ్ళిపోవచ్చని భావించి సత్యమూర్తి ఊపిరి బిగప ట్టుకుని తలుపుదగ్గర నిలబడ్డాడు. బూట్లు ఇంటి ముందు ఆగాయి. "ఎవడ్రా లైట్‌వేసింది?" గర్జిం చింది ఓ స్వరం. వెంటనే లాఠీతో తలుపు తట్టిన శబ్దం. "కర్ఫ్యూ విధించారని తెలీదా వీళ్ళకి?" ఇంకో పోలీసు గర్జించాడు. బూట్ల చప్పుడు మళ్ళీ వినిపించి మాయమైంది. మళ్ళీ నిశ్శబ్దం. వాళ్ళు వెళ్లిపోయినట్టున్నారు అనుకున్నాడు సత్యమూర్తి.

పాషాను తీసుకుని మెల్లగా లోపలికి వచ్చాడు సత్యమూర్తి.

"ఇప్పుడేం చేద్దామండీ?" అడిగింది భర్తను లలిత.

"అదే అర్థం కాకుండా వుంది లలితా!"

"పోనీ ఒక పని చేద్దామండి"

"ఏమిటి?"

"వెనకవైపున్న తలుపు తీసి వెళితేనో?"

"అమ్మో... అక్కడా పోలీసులుంటారు"

అంతలో పది గంటలు కొట్టింది. పాషా తమ ఇంట్లో ఉన్నంతసేపూ తమకి ప్రమాదమే అను కున్నాడు. అతన్ని ఎలా పంపించాలో మార్గం కని పించడంలేదు. సత్యమూర్తి పాషా వైపు చూశాడు. అతను మౌనంగా ఏడుస్తున్నాడు. అతన్ని అను నయిస్తూ "ఏడవకు పాషా... మేమున్నాంగా?" అంటూ మంచంపై కూర్చోపెట్టాడు సత్యమూర్తి.

లలితకి చిరాకు ఎక్కువయింది. అతన్ని ఎలా పంపించాలో తెలీక

బయట ఉరుముతున్న శబ్దం వినిపించింది.

సత్యమూర్తి ఆలోచిస్తున్నాడు. ఇక్కడ తమకి సమస్యను సృష్టించిన ఈ కుర్రాడు అక్కడ తన తల్లితండ్రులకు కూడా సమస్యను సృష్టించాడు. ఇతనికోసం వాళ్ళు ఎంత బెంగపెట్టుకుని వున్నారో? రెహమాన్ భాయ్ చాలా మంచి వ్యక్తి. అతన్ని తాను బాగా ఎరుగును. నీతి నియమాలను తూ.చా. తప్ప కుండా పాటిస్తున్న ఉత్తముడు. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా వుంటారు ఈ లోకంలో.

"ఏమండీ... దీర్ఘంగా ఆలోచిస్తున్నారు? ఎలా జరిగితే అలా జరగనివ్వండి. ఏం చేద్దాం? పద కొండు గంటలయింది. ఇక పడుకుందాం" అంది భార్య.

"ఈ టెన్షన్‌లో నిద్ర వస్తుందంటావా?"

"మీరు ఆలోచించడం మానేస్తే నిద్రపడు తుంది."

"సరే... పాషా ఇక్కడే పడుకో! రేపు తెల్లవా రగానే నిన్ను మీ ఇంటికి తీసుకెళ్తా. సరేనా?" అన్నాడు సత్యమూర్తి.

పాషా పడుకున్నాడు. లలిత రగ్గు తెచ్చి కప్పింది.

లలిత మనసు తేలికయిందిప్పుడు.

సత్యమూర్తి, లలిత ఇద్దరూ తన గురించి ఇంత ఇబ్బంది పడుతున్నా, పాషా మనసంతా తల్లిదం డ్రుల మీదే వుంది. ఎప్పుడు ఇంటికి పోదామా, ఎప్పుడు అమ్మా నాన్నలను చూద్దామా అన్న ఆతు రతలో వున్నాడు. పలకరిస్తే భయం భయంగా మాట్లాడుతాడు. అప్పుడప్పుడు ఏడుపులంకించుకుం టాడు. వీళ్ళింట్లో ఎందుకున్నావా అన్న ఫీలింగ్ అతన్ని ఊరికే ఉండనివ్వడంలేదు. ఈ ఇంటి నుంచి ఎప్పుడు వెళ్ళి పోదామా అని ఎదురు చూస్తున్నాడు.

లలిత మంచంపై కూర్చుని పాషా తల నిమ రుతూ "పాషా... ఏం ఆలోచిస్తున్నావు? మీ అమ్మా నాన్నల గురించా? రేప్పొద్దున్నే ఇంటికి వెళుదువు గానీ ఇప్పుడు హాయిగా పడుకో!" అంది.

అంతలో తలుపు తట్టిన శబ్దం వినిపించింది. కానీ వీధి తలుపు కాదు, వెనక వైపున్న తలుపు తట్టిన శబ్దం అది.

"బహుశా రెహమాన్ భాయ్ వచ్చి వుంటారేమో?"

# ఏవీ ఆగవు



దేన్నీ ఏదీ అడ్డుకోలేదు
గోడలు నిలుస్తాయా సంకెళ్ళు ఆగుతాయా జైళ్ళు శాశ్వతాలా
ఏ ప్రవాహాన్నీ ఎవ్వడూ అడ్డుకోలేదు
భాష ఒక ప్రవాహం భావం ఒక ప్రవాహం
మనిషి మనిషే నిరంతర నిర్నిద్ర జీవజల ప్రవాహం
ఎవడు ఆనకట్ట కడతాడో కట్టమను
ప్రవాహం ఆగదు
మనిషి నుంచి మనిషికి చేరే అంతరంగ తరంగాలు ఆగవు
సానుభూతి శీతల స్పర్శలు ఆగవు
ఉత్సాహాల ఉద్రేకాల ఉప్పెనలు ఆగవు
ఎవడైనా చెయ్యగలిగింది మనిషిని భౌతికంగా శిథిలం చెయ్యడమే
భౌతికమేనా మనిషి భావం కూడా
భావానికి శైథిల్యం లేదుగదా
అది తరం నుంచి తరానికి అందే ఆరిపోని కాగడా
* * * * * *

నువ్వు విద్రోహివిగా ముద్రించబడడానికి
నీ తలకు వెల నిర్ణయించడానికి
ఏ నేరమూ నువ్వు చెయ్యనక్కరలేదు
ఒక్కోసారి నీ కను సరస్సుల్లో కలల చేపలు కదలాడడమే
నేరమవుతుంది
గుండెలోంచి స్వేచ్ఛావిహంగాలు ఎగరడమే నేరమవుతుంది
నేరాన్ని నేరమని చెప్పడమే నేరమవుతుంది
ప్రపంచాన్ని విముక్తం చేసే ప్రతి ప్రయత్నమూ
ఒక విధ్వంస కార్యంగా పరిగణించబడుతుంది
కరడుగట్టిన వాటిని కరిగించాలనీ
బిగుసుకుపోయిన చట్రాల నుంచి, పంజరాల నుంచి
శిలాయుగాల నుంచి, అనాది ఆంక్షల నుంచి
మనిషి విముక్తుడు కావాలనీ, మార్పు అత్యంత సహజమనీ
ప్రకటించడమే దుర్మార్గమవుతుంది
ఆదిమ మృగం మతం నోరు తెరుస్తుంది
రాకాసి రాజ్యం పంజా విసరుతుంది
ఆకలి–అనాది మృగాల ఆకలి
మనుషుల సజీవ ఆకాంక్షల్నీ సాహస సంగీతాల్నీ
సరికొత్త సృష్టిశక్తుల్నీ అన్నిటినీ మింగేసి ఒకే ఒక్క శూన్య నీరవ మరుభూమిని
అయినా మనిషి మరణిస్తాడా వెలకొల్పాలని చూసే ఆకలి
మనిషిలోని స్వేచ్ఛా పవనం స్తంభిస్తుందా
* * * * * *

బందీల సంగతికేం
ఈ నేలమీద ఎందరో ఎప్పటికీ బందీలే
కరెన్సీ కట్టల కింద కొందరు, అధికార పీఠాల కింద కొందరు
విగ్రహాల పాదాల కింద కొందరు–
బందీలయ్యే వాళ్ళు అవుతుంటారు, బంధాలను తెంపేవాళ్ళు తెంపుతుంటారు
అమ్ముడుపొయ్యేవాళ్ళు, ఆత్మల్ని అంగట్లో పెడతారు
వెలలేని స్వప్నాల్ని హేళన చేస్తారు
మనమిప్పుడు తలచుకోవాల్సింది చీకటి గుహల గబ్బిలాలను కాదు
మనం నమ్ముకోవలసింది అమ్మకాల కొనుగోళ్ళ మానవ వస్తువుల్ని కాదు
మూగజనం కోర్కెలకి ఆకారం కల్పించేవాళ్లని
బంధాలు తెగదెంపే పనిలో నిర్బంధాలపాలయ్యేవాళ్లని
సంకెళ్లని లిఖించిన పుటల మీద నిర్భయంగా సంతకం చేసేవాళ్ళని
అనాథ ప్రపంచాన్ని తమవెంట లాక్కెళ్ళి
వెలుగులోకం వాకిళ్లను చూపించేవాళ్లని
(తస్లీమా నస్రీన్‌కీ, మరెందరో అండర్ ట్రయల్స్‌కీ)

— పాపినేని శివశంకర్

అన్నాడు సత్యమూర్తి.

"మనింట్లో పాషా వున్నాడని ఆయనకి ఎలా తెలుసు?" ప్రశ్నించింది లలిత.

"నేను ఆయనకి బాగా తెలుసు కదా... అందు కని ఒకవేళ పాషామనింట్లో వుండవచ్చేమోనను కుని వచ్చి వుంటాడు" అన్నాడు సత్యమూర్తి.

ఇప్పుడు తలుపు జోరుగా తట్టిన శబ్దమయింది. ఈసారి "సత్యమూర్తిగారూ... సత్యమూర్తి గారూ..." అని మెల్లగా పిలిచినట్లయింది.

సత్యమూర్తి వెళ్ళి తలుపు తెరిచాడు. బయట సింహాద్రి నిలబడి వున్నాడు. సింహాద్రి సత్యమూర్తికి బాగా తెలుసు. అతన్ని అందరూ రౌడీ సింహాద్రి అంటూ వుంటారు. ఊళ్ళో జరిగే గొడవలకూ, కల హాలకూ ఇతనే నాయకత్వం వహిస్తుంటాడు. ఈ రోజు జరిగిన గొడవలకు ఇతనే కారకుడేమో అని పించింది సత్యమూర్తికి. వెంటనే కించిత్ భయం ఆవహించింది. 'వీడు ఈ సమయంలో ఇక్కడి కెందుకు వచ్చాడు? తనకేమన్నా ప్రమాదం తెచ్చి పెడతాడా?" అనుకున్నాడు.

"ఏమిటి సంగతి సింహాద్రి?" అని ప్రశ్నించాడు సత్యమూర్తి.

అతను జవాబివ్వకుండానే ఇంటిలోపలికి చొచ్చుకు వచ్చాడు.

"సత్యమూర్తిగారూ... ఈ రోజు జరిగిన గొడవ లకు నేనే కారణమంటూ అనుమానిస్తున్నారు పోలీ సులు. నన్ను అరెస్ట్ చేయడానికి గాలిస్తున్నారు. అందువల్ల నేను తప్పించుకు తిరుగుతున్నాను. మీ ఇంట్లో నాకు కాసేపు ఆశ్రయమివ్వండి. మా వాళ్ళు కారు తీసుకు వచ్చేదాకా ఇక్కడే వుంటాను. మీరు సంఘంలో మంచి పలుకుబడి వున్న వ్యక్తి. పోలీసులు మీ ఇంటికి రారు. అందుకే మీ ఇంటికి వచ్చాను" అన్నాడు సింహాద్రి.

తాను అనుకున్నదే నిజమయింది. ఇతనికే గనుక ముస్లిం కుర్రాడికి మా ఇంట్లో ఆశ్రయమి చ్చినట్టు తెలిస్తే కొంప మునుగుతుంది. సత్యమూ ర్తికి ముచ్చెమటలు పోశాయి. అయినా తనకేమీ భయం లేదన్నట్టుగా మొహం మీద నవ్వును పులు ముకుని సింహాద్రిని లోపలికి ఆహ్వానించి కుర్చీ చూపించాడు.

సింహాద్రి కుర్చీలో కూర్చుని హాలంతా కలియ చూస్తూ గదివైపుకు దృష్టిపోనిచ్చాడు. ఎవరో పడు కున్నట్టు కనిపించింది. పక్కన లలిత కూర్చుని వుంది. గదిలో లైటు వెలుగుతూండడం గమ నించి సింహాద్రి "ఏం ఇంకా ఎవరూ నిద్రపోలేదా?" అని ప్రశ్నించాడు. అతను ముస్లిం కుర్రాడని

ఎక్కడ తెలిసి పోతుందోనని సత్యమూర్తి భయప డిపోయాడు.

అంతలో లలిత "మా బాబుకి జ్వరంగా వుంది. నిద్రపోవడం లేదు" అంది.

సత్యమూర్తి 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చు కున్నాడు. వెంటనే సింహాద్రి లేచి వచ్చి కుర్రాడి మొహంపై చెయ్యివేసి "కుర్రాడికి చెమటలు పోస్తు న్నాయి. జ్వరం తగ్గుముఖం పడుతోంది" అన్నాడు డాక్టరులా. అతనికేదో అనుమానం వచ్చినట్టయి కుర్రాడి మొహం కేసి చూశాడు. "మీ కుర్రాణ్ణి చూస్తుంటే అచ్చం ముస్లిం కుర్రాడిలా వున్నాడు" అని కామెంట్ చేసి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

లలిత కానీ, సత్యమూర్తికానీ ఇలాంటి సన్నివే శాన్ని ఊహించలేదు. మరో సమయంలో అయితే దీన్నే ఒక జోకుగా భావించి నవ్వేసేవారేమో!

బయట ఉరుము ఉరిమింది. మెరుపు మెరి సింది. వర్షం రావడానికి సూచన అది. ఇది గమనించి సింహాద్రి తొందరగా వెళ్ళడానికి ఆతు రపడుతూ "ఇంకా కారు రాలేదేమిటి? వర్షం వస్తున్నట్టుంది. ఈసారి బాగా బుద్ధి చెప్పాం వాళ్ళకి. ఇక వాళ్ళు మన జోలికి రారు" అన్నాడు.

"ఎవరికి బుద్ధి చెప్పారు? ఎవరు ఎవరి జోలికి రారు?" ప్రశ్నించాడు సత్యమూర్తి కుతూహలంగా.

"ఇంకెవరు ముస్లింలు"

"అయితే ఉదయం జరిగిన గొడవలకు మీరే కారణమా?"

"గొడవలకు మాత్రమే మేము కారణం, హత్య లకు కాదు"

"హత్యలు జరిగాయా?" ప్రశ్నించాడు సత్య మూర్తి.

"మీకు తెలీదా? మూడు హత్యలు జరిగాయి. దానికీ మాకూ సంబంధం లేదు. కానీ నన్ను అనుమానిస్తున్నారు హత్యలకి సంబంధం వుందని"

"సంబంధం లేకపోతే మీరు తప్పించుకుని తిర గడం ఎందుకు? పోలీసులకు చెప్పేయవచ్చు కదా, మీ కేమీ సంబంధం లేదని?

"మీకవన్నీ తెలీవు సత్యమూర్తిగారూ... చెబితే నమ్ముతారంటారా?


"అయితే ఇలా తప్పించుకు తిరిగితే అనుమానం ఇంకా ధృడపడుతుంది కాదా?"

"కొంత కాలం తప్పదు. హత్యలు చేసినవాళ్ళ ఆచూకీ ఎలాగూ తెలుస్తుంది కదా?"

అంతలో కారు ఆగిన చప్పుడయింది. వెంటనే సింహాద్రి "అదిగో కారొచ్చింది. నేను వెళతాను సత్యమూర్తిగారూ... మీ ఇంట్లో ఆశ్రయమిచ్చినం దుకు చాలా థాంక్స్" అని చెప్పి లేచాడు.

సత్యమూర్తి వెళ్ళి తలుపు తెరిచాడు, సింహాద్రి వెళ్ళిపోయాడు.

సత్యమూర్తి 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకు న్నాడు.




వెంటనే పాషా లేచి కూర్చున్నాడు. లలిత అతన్ని మళ్ళీ పడుకోబెట్టి "నిద్రపో బాబూ" అంది. ఆమె కిప్పుడు భయం తొలిగి పోయినట్టనిపించింది. కళ్ళు తెరిచే వున్న పాషాని చూసి "పడుకోబాబూ, నిద్ర రావడం లేదా?" అంది అతని తల నిమురుతూ. వెంటనే చనిపోయిన తన కొడుకు రాము గుర్తుకు వచ్చి 'ఇతను అచ్చం రాములానే వున్నాడు. అదే చిలిపి మొహం అనుకుంది. వెంటనే ఆమె కనుకొలకుల్లోంచి నీరు ముత్యాల్లా రాలాయి.

"కుర్రాడికి ఆకలిగా వున్నట్టుంది. భోజనం సరిగ్గా చేశాడో లేదో... అందుకే నిద్రరావడం లేదు" అన్నాడు సత్యమూర్తి.

లలిత లేచివెళ్ళి పాలు వెచ్చబెట్టి తీసుకు వచ్చి పాషాను లేపి... పాలు తాగు బాబూ... అని కప్పును అతని చేతికిచ్చింది. ఇంతలో సత్యమూర్తి బిస్కట్ ప్యాక్ నుంచి బిస్కెట్ తీసి అతని నోట్లో ఓ ముక్క పెట్టాడు. బిస్కట్లు తిని పాలు తాగాడు పాషా.

కడుపు నిండిందేమో పాషాకి వెంటనే నిద్రపట్టే సింది.

భార్యా భర్తలిద్దరూ కూడా పడుకున్నారు. భయం తొలగిపోవడంవల్ల కాబోలు త్వరగా నిద్రపట్టేసింది.

ఉదయం లేవగానే సత్యమూర్తి కిటికీ తలుపులు తెరిచాడు. రాత్రంతా వర్షం కురిసిందేమో వీధిలో అక్కడక్కడ నీళ్ళు నిలిచివున్నాయి. చల్లని పిల్ల తెమ్మెరలు అతని ముఖానికి సోకాయి. అంతలో లలిత కూడా లేచి వచ్చి భర్త పక్కన నిలబడింది. పోలీసులు రైన్ కోట్లు వేసుకుని నిలబడి వున్నారు. ఇంకా కర్ఫ్యూ తొలగి పోలేదు. ఇంతలో ఒక పోలీస్ జీపు వచ్చి పోలీసులు నిలబడి వున్న చోట ఆగింది. అందులో వున్న ఇన్‌స్పెక్టర్ పోలీసులతో ఏదో మాట్లాడుతున్నట్టు కనిపించింది. పరిస్థితి ఎలా వుందో కనుక్కుంటున్నాడేమో ఇన్‌స్పెక్టర్.

"ఏమండీ... పాషాని ఇంటికి తీసుకెళ్ళి దింపు తారా?" ప్రశ్నించింది లలిత.

"ఇంకాసేపు వేచి చూద్దాం. అంతలో కర్ఫ్యూ రిలాక్స్ కావచ్చు" అన్నాడు సత్యమూర్తి.

దూరం నుంచి ఎవరో తమ ఇంటివైపే వస్తు న్నట్టు కనిపించింది సత్యమూర్తికి. వారు మరింత దగ్గరికి రాగానే సత్యమూర్తి గుర్తుపట్టి "అదిగో రెహమాన్‌భాయ్ వస్తున్నాడు" అన్నాడు.

"అతనితోపాటు పోలీసులు కూడా వున్నారండీ!" అంది లలిత.

"అవును రెహమాన్ పోలీసులకు కంప్లయింట్ ఇచ్చి వుంటాడు. పరిస్థితి అదుపులో వుందేమో అతనికి తోడుగా వచ్చి వుంటారు" అన్నాడు సత్య మూర్తి.

లలిత భర్త ముఖం వైపు చూసింది. అతని ముఖం ఎంతో ప్రసన్నంగా కనిపించింది. నిన్నటి నుంచి తాము అనుభవించిన టెన్షన్ పటా పంచ లయిపోయింది.

"లలితా... పాషాను లేపు" అన్నాడు.

ఆమె అతన్ని లేపుతూ "బాబూ... మీ నాన్న గారు వచ్చారు. లేబాబు!" అని పాషాను లేపింది.

సత్యమూర్తి వీధి తలుపు తెరిచి రెహమాన్ భాయ్‌కి నమస్కారం చేసి లోపలికి ఆహ్వానిం చాడు.

రాత్రంతా నిద్రలేక రెహమాన్‌భాయ్ ముఖం కళావిహీనంగా వుంది. కృతజ్ఞతా పూర్వకంగా సత్యమూర్తి చేతులు పట్టుకుని ఆయన "సత్యమూ ర్తిగారూ... మిమ్మల్ని ఆ అల్లా చల్లగా చూస్తాడు. ఎందుకో నేను మా పాషా మీ ఇంట్లోనే వుండవ చ్చని ఊహించాను. నా ఊహ నిజమే అయింది. మీ మేలును ఈ జన్మలో మరచిపోము. మీ లాంటి వ్యక్తులు వుండబట్టే దేశం ఈ మాత్ర మన్నా వుంది" అన్నాడు.

"ఎంత మాట రెహమాన్ భాయ్... మనిషిగా పుట్టినందుకు నా బాధ్యతను నెరవేర్చాను. మాన వత్వాన్ని మరచిన మనుషులు మనుషులు కారు, రాక్షసులు. ఇప్పుడు నాకెంతో తృప్తిగా వుంది" అన్నాడు సత్యమూర్తి.

రెహమాన్‌భాయ్ కొడుకు పాషాను తీసుకుని బయటికి నడిచాడు.

సత్యమూర్తి, లలిత ఇద్దరూ వీధి తలుపు వరకూ వచ్చి వారిని సాగనంపారు. ●